క్లుప్తంగా

రహదారుల్లో పనులను వెంటనే పూర్తి చేయాలి

కడప కార్పొరేషన్: కడప నగరంలో విస్తరించబడిన రహదారుల్లో పనులను వెంటనే పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. మంగళవారం అన్నమయ్య సర్కిల్, క్రిష్టా సర్కిల్, గోకుల్ లాడ్జి, దేవునికడప రోడ్డు, అల్మాస్‌పేట రోడ్లను ఆర్ అండ్‌బి, ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. క్రిష్టా సర్కిల్‌లో హైమాస్ట్ లైట్లు, పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. క్రిష్టా థియేటర్ ముందున్న డ్రైన్ పూర్తి చేయాలన్నారు. దేవునికడప రోడ్డులోని ఉర్దూ స్కూల్ వరకూ ఫుట్‌పాత్, రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని, అప్రోచ్ రోడ్డును కూడా త్వరగా నిర్మించాలన్నారు. మార్కెట్ యార్డు జంక్షన్ నుంచి గౌస్ నగర్‌వైపు ఎల్ షేప్‌లో కాలువ నిర్మించాలన్నారు.

ఆత్రేయకు ఘన నివాళి

కడప కల్చరల్ : తెలుగు సినీ గీతాల రారాజు, మనసు కవి ఆచార్య ఆత్రేయకు అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఆయన 104వ జయంతిని వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం కడప పెన్షనర్స్ ఆఫీసులో నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి , కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, ఎస్.రామమూర్తి, జె.రాధాకృష్ణ, ఎన్.నాగేష్, నారాయణ, శంకరయ్య, సత్యనారాయణలు ప్రసంగించారు.

ప్రభుత్వ సేవలు వినియోగించుకోవాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రభుత్వ పథకాల సద్వినియోగ విషయంలో ఏవైనా సందేహాలు, సలహాలు అవసరమైతే జిల్లా న్యాయ సేవధికార సంస్థను ఆశ్రయించవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫకృద్దీన్ పిలుపునిచ్చారు. కడపలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని ప్రకాష్ నగర్‌లోగల కమ్యూనిటీ సెంటర్‌లో కమ్యూనిటీ వర్కర్స్ కు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పలు చట్టాలపై అవగాహన కల్పించారు.

ఘనంగా అల్లూరి వర్ధంతి

కడప ఎడ్యుకేషన్: విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పీడీ ఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో కడపలోని పీడీఎస్‌యూ రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో అల్లూరు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు మనోజ్, సాయిసందీప్, రాహూల్, అల్లా, బాష, శ్రీహరి పాల్గొన్నారు.

– రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్ఎస్‌వైఎఫ్ కార్యాలయంలో అల్లూరి వర్ధింతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు



విద్యార్థికి సర్టిఫికెట్ అందజేస్తున్న రిటైర్డు ఫారెస్ట్ కన్జర్వేటర్ బాదుషా

కడప సెవెన్‌రోడ్స్ : విద్యతోనే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని రిటైర్డు ఫారెస్ట్ కన్జర్వేటర్ బాదుషా పేర్కొన్నారు. మంగళవారం కడప నగరం ఎర్రముక్కపల్లిలోని దూదేకుల భవన్‌లో పది, ఇంటర్ ఫలితాల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక, సన్మాన కార్యక్రమానికి బాదుషా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ టెన్త్, ఇంటర్ విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. అనంతరం 28 మంది ఉత్తమ ప్రతిభావంతులకు రూ.1000 చొప్పున ప్రోత్సాహకాన్ని అందజేశారు. తర్వాత ఆయిల్‌మిల్ ఓబులేశు, ఉపాధ్యాయులు అజ్మతుల్లా , రిటైర్డ్ ఎస్ఐ మాట్లాడారు.

కంపోస్టింగ్ సెంటర్ సందర్శన

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప ఓం శాంతినగర్ ఏరియాలో ఉన్న కేఎంసీ పరిధిలోని మైక్రో కంపోస్టింగ్ సెంటర్‌ను కడప అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ వైద్య బృందం మంగళవారం సందర్శించింది. ఈ సందర్భంగా కేఎంసీ పర్యావరణ ఇంజనీరింగ్ రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ తడిచెత్తను 42 రోజుల్లో ఎరువుగా మార్చే ప్రక్రియను ప్రారంభించామన్నారు. వైద్య బృందం అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యుడు ప్రశాంత్ వర్ధన్, అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ హెల్త్ ఎడ్యుకేటర్ ఆర్.ప్రసన్నలత, సూపర్‌వైజర్ సుబ్బరాయుడు, శిక్షణా వైద్యులు సమరసింహారెడ్డి, లహరి, దీపిక పాల్గొన్నారు.



28వ డివిజన్‌లోని పాత కూరగాయల మార్కెట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజద్‌బాషా

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఊరూ.. వాడా.. ముమ్మరంగా పర్యటిస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నారు. ప్రభుత్వం అందజేసిన పథకాలు.. చేసిన అభివృద్ధిని.. ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలన్నారు.



కడప నగరంలోని 47వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, నాయకులు

జోరుగా.. హుషారుగా ఎన్నికల ప్రచారం

కడప కార్పొరేషన్: కడప అసెంబ్లీ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా, హుషారుగా సాగుతోంది. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో వాడవాడలా ప్రచారం హోరెత్తిపోతోంది. మంగళవారం ఉదయం 28వ డివిజన్‌లోని బీకేఎం వీధి, పాత కూరగాయల మార్కెట్, 26వ డివిజన్‌లోని మాసాపేటలో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల నుంచి రూ.10లక్షల వరకూ మేలు జరిగిందన్నారు. ఆ పథకాలు పొందిన లబ్ధిదారులే వైఎస్సార్‌సీపీకి స్టార్ క్యాంపెయినర్లని తెలిపారు. చంద్రబాబు ఇచ్చే బూటకపు హామీలు నమ్మి ఓటేస్తే భవిష్యత్ అంధకారమవుతుందని హెచ్చరించారు.

– ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ అరీఫుల్లా బాషా, 26వ డివిజన్ ఇన్‌చార్జి త్యాగరాజు, పార్టీ నాయకులు పి. జయచంద్రారెడ్డి, ఎన్. సుబ్బారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సుభాన్‌బాషా, బండి జకరయ్య, రమేష్‌రెడ్డి, భరత్ కుమార్, అజయ్ కిషోర్, గరుడాద్రి, పి. సంపత్ పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి వైఎస్ జగన్ – శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానం అన్నారు. మంగళవారం 42వ డివిజన్‌లో కడప ఎమ్మెల్యే అభ్యర్థి అంజద్‌బాషా సతీమణి ఫాతిమాతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు టీపీ వెంకట సుబ్బమ్మ, బండి మరియలు పాల్గొన్నారు.

జగన్ కోసం మేమంతా సిద్ధం– మేయర్

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు కె. సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం 47వ డివిజన్ అక్కాయపల్లెలోని శాస్త్రినగర్‌లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వివాదరహితులు, సౌమ్యులు అయిన వైఎస్ అవినాష్ రెడ్డిని ఎంపీగా, ఎస్‌బి అంజద్‌బాషాను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డెయ్య, పాల్గొన్నారు.



20వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ వై మాధవి, డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి



42వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానం



కడప నగరంలోని 24వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా అల్లుడు ఉమైర్



ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డా. శివానాయక్



కమలాపురం: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గల్ఫ్, కువైట్ కన్వీనర్లు ఇలియాస్, బాలిరెడ్డి



కమలాపురం: నసంతపురంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

జగనన్నకు తోడుగా నిలవాలి – ఎమ్మెల్సీ

యాదవులంతా ముఖ్యమంత్రి జగనన్నకు తోడుగా, నీడగా ఉండాలని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ అన్నారు. మంగళవారం కమలాపురం నియోజకవర్గంలో యాదవపల్లెలైన నసంతపురం, చెన్నారెడ్డిపల్లె, అప్పనపల్లెల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా పి. రవీంద్రనాథ్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు బంగారు నాగయ్యయాదవ్, శివయాదవ్, క్రిష్ణయ్య, ఎంపీపీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే మన ఓటు ..

కడప నగరంలోని 20వ డివిజన్‌లో కార్పొరేటర్ వై. మాధవి, డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో మారుతీనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని, తద్వారా జగనన్నను మరోసారి సీఎం చేయాలని కోరారు. బ్యాలెట్ పత్రాలు, టేబుల్, ప్యాకెట్ క్యాలెండర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

24వ డివిజన్‌లో...

స్థానిక 24వ డివిజన్‌లోని రాజారెడ్డి వీధి, సీయోనుపురంలలో డిప్యూటీ సీఎం అంజద్‌బాషా అల్లుడు ఉమైర్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీగా అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి మేసా రాజశేఖర్, యువజన విభాగం నగర అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య, అజయ్ కిషోర్ పాల్గొన్నారు.

వైద్య రంగానికి మేలు చేసిన సీఎం జగన్

రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డా. శివా నాయక్ అన్నారు. మంగళవారం ఆయన పలు హాస్పిటల్స్‌కు వెళ్లి వైద్యులు, వైద్య సిబ్బందిని కలిసి కరపత్రాలు పంచి ఫ్యాన్‌గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి వి. ప్రతాప్‌రెడ్డి, నగర అధ్యక్షుడు డా. సతీష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు డా. పవన్ రెడ్డి, నగర కార్యదర్శి డా. పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ఓటేయండి

కమలాపురం: రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టించిన జగనన్న ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంగళవారం ఆయన మండలంలోని నసంతపురం , చెన్నారెడ్డిపల్లె, ఎల్లారెడ్డిపల్లె గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన రవీంద్రనాథ్ రెడ్డి, అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గండి భాస్కర్, రవి శంకర్, సురేష్ యాదవ్, నాగేంద్ర పాల్గొన్నారు.

జగనన్న కోసం... మేమంతా సిద్ధం

జగనన్న కోసం...మేమంతా సిద్ధం... అంటూ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ముక్త కంఠంతో నినదించారు. కమలాపురం నగర పంచాయితీ పరిధిలోని 16, 19 వ వార్డుల్లో గల్ఫ్ కన్వీనర్ బీహెచ్ ఇలియాస్, కువైట్ కన్వీనర్ బాలిరెడ్డి, కువైట్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ గఫార్ తదితరులు స్థానిక నాయకులు ఖాజా హుసేన్, షారుక్ ఖాన్ లతో కలసి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు వస్తే ముస్లిం రిజర్వేషన్‌లు రద్దు చేస్తారని, బాబుకు ఓటు వేస్తే మోదీకి వేసినట్లేనని వారు ప్రజలకు వివరించారు.

జగనన్నకు ఓటు వేయండి



ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న రఘునాథరెడ్డి

వీరపునాయునిపల్లె: సార్వత్రిక ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని మండల కన్వీనర్ కల్లూరు రఘునాథ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అలిదెన ఓబాయపల్లెలో ఇంటింటికి వెళ్లి ఆయన ఈవీఎమ్‌లపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నమ్మకానికి, మోసానికి మధ్య యుద్ధం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ఈ ఎన్నికల్లో నమ్మకాన్ని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబు ఇంటికే పరిమితమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అలిదెన మాజీ సర్పంచు వాసుదేవరెడ్డి, స్థానిక నాయకులు పి.మహేశ్వర్‌రెడ్డి, ఎంటీ గంగాధర యాదవ్, రామసుబ్బయ్య, బాలక్రిష్ణ, పీరూసాబ్, మహేశ్ యాదవ్, ఎంటీ గంగన్న పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం



రామనపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆయన కోడలు నవ్యతేజారెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న అభిమానులు



దుగ్గనపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చెన్నూరు మైనార్టీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాచిన్నాయపల్లె , రామనపల్లె గ్రామాలలో తన కోడలు నవ్య తేజ రెడ్డితో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో నడవాలంటే కచ్చితంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవసరం ఎంతైనా ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అవినాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

– ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ మా సీమ బాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, సర్పంచులు సొంతం నారాయణరెడ్డి, దేవగుడి భాస్కర్ రెడ్డి, మడక వెంకటసుబ్బయ్య, కొండారెడ్డి , చంద్ర, సుబ్బారెడ్డి, రమేష్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

– అలాగే మండలంలోని దుగ్గనపల్లి, నర్సారెడ్డిపల్లె లో వైఎస్సార్ సీపీ నాయకులు తుమ్మల త్రిలోకనాథ రెడ్డి, మోహన్ రెడ్డి, గాజులపల్లి జయరామి రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి , మల్లేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి ,రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

– షుగర్ ఫ్యాక్టరీ రామాపురం ఎస్టీ కాలనీలో జనార్దన్ రెడ్డి, కరుణాకర్, సుబ్బారెడ్డి, దొరస్వామి, మధు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.

– చెన్నూరు లక్ష్మీ నగర్, సరస్వతి నగర్ లో నిత్య పూజ, అన్నమయ్య, కృష్ణ, సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

– చెన్నూరు మైనార్టీ కాలనీలో, అన్వర్ బాష, మునీర్ అహ్మద్, అబ్దుల్ రబ్, వారిస్, అశ్రత్, నూర్, సాదిక్ అలీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిలను అత్యధిక మెజారీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

40 కుటుంబాలు వైఎస్ఆర్‌సీపీలో చేరిక



నరేన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కొమ్మద్ది గ్రామస్తులు

వీరపునాయునిపల్లె: మండలంలోని కొమ్మద్ది గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమారుడు చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ సభ్యుడు నరేన్ రామాంజుల్‌రెడ్డి సమక్షంలో 40 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. సాయినాథ శర్మ అనుచరుడు నిమ్మకాయల ప్రతాప్ రెడ్డి అనుచరులతో పాటు మరికొంత మంది తెలుగుదేశం పార్టీకి చెందిన వారు పార్టీలో చేరారు. వీరికి నరేన్ రామాంజుల్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కలసికట్టుగా పనిచేసి కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని మంచి మెజారిటీతో గెలిపించాలని వారిని కోరారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారన్నారు. అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే వైఎస్ఆర్‌సీపీకి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రఘునాథరెడ్డి, పుణ్యభూమి చారిటబుల్ అధినేత సాయినాథ శర్మ, మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి కుమారుడు అనిల్‌కుమార్‌రెడ్డి, కొమ్మద్ది మాజీ సర్పంచు గంగిరెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

చింతకొమ్మదిన్నె : వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథరెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి, ఆయన అలుడు విజయభాస్కర్ రెడ్డిలు కోరారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాలకు, మతాలకు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి వారి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పి. రవీంద్రనాథ్ రెడ్డిని, కడప పార్లమెంటు అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, సర్పంచ్ నరేంద్ర రెడ్డి, స్వాతి, సీనియర్ నాయకుడు కర్నాటి సత్యనారాయణ రెడ్డి, నీలకంఠారెడ్డి, జనార్దన్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి

జగనన్నను మరోసారి సీఎం చేద్దాం

కమలాపురం: జగనన్నను మరోసారి సీఎం చేద్దామని వైఎస్సార్ సీపీ మైనార్టీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ ఇస్మాయిల్ తెలిపారు. మంగళవారం కమలాపురం నగర పంచాయితీ పరిధిలోని 2, 3, 12, 16, 19 వార్డులతో పాటు మొలకవారిపల్లె గ్రామంలో ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనిఫెస్టోలోని హామీలన్ని నెరవేర్చిన ఘనత జగనన్నదే నన్నారు. అర్హతే ప్రామాణికంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి సంక్షేమ ప్రదాతగా నిలిచిన జగనన్నను మరో సారి సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఖాద్రి, బాండ్, గఫార్, ఇర్ఫాన్, ఖాజా హుసేన్, జిలాన్, షావలి తదితరులు పాల్గొన్నారు.



ములకవారిపల్లె ప్రచారంలో సంబటూరు ప్రసాద్‌రెడ్డి



కమలాపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఇస్మాయిల్

దుర్గమ్మ సన్నిధిలో పూజలు

కడప కల్చరల్ : కడప శ్రీ విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం భక్తులు దోష నివారణ కోసం రాహుకాల పూజలను నిర్వహించారు. తొలుత అమ్మవారి మూలమూర్తిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సామూహికంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజా విధానాన్ని తెలుపుతూ కార్యక్రమాన్ని నిర్వహింపజేశారు. భక్తులు నిమ్మకాయ దీపాలను వెలిగించారు. నిర్వాహకులు సుధా మల్లికార్జునరావు, దుర్గాప్రసాద్ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

